వినతుల పరిష్కారంపై ప్రత్యేకశ్రద్ధ చూపాలి

కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ బి.ఎస్.వి.త్రివినాగ్ లతో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 199 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 132, డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 26, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 13, మునిసిపల్ సమస్యలపై 09, జిల్లా పంచాయతీ విభాగానికి 08, గృహనిర్మాణ శాఖకు 07, జిల్లా ఆసుపత్రుల సేవలకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 02 వినతులు అందాయి. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు మురళీకృష్ణ, కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి బొత్స

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో సోమ వారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఏఎంసీ ఛైర్మన్ దన్నానా జనార్ధన్ మండల నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాసరావు పేరిపి ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ లు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మిపురం నూతన ఎంఆర్ఓగా శంకర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మిపురం: గుమ్మలక్ష్మీపురం నూతన ఎమ్మార్వోగా బి.శివశంకర్ సత్యనారాయణ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో గుమ్మలక్ష్మీపురం ఎమ్మార్వోగా పనిచేస్తున్న రాములమ్మను బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో సోంపేటలో పనిచేస్తున్న శివశంకర్ సత్యనారాయణను గుమ్మలక్ష్మీపురం మండల రెవెన్యూ ఆఫీసర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, సెక్రెటరీ, విఆర్వోలు రెవెన్యూ సిబ్బంది అందరూ కలిసి కొత్త ఎమ్మార్వో కి పూల గుచ్చాలు ఇచ్చి ఆహ్వానించారు.

తెలుగుదేశం పార్టీ లో 50 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో గల పప్పల లింగాలవలస గ్రామంలో సోమ వారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుండి టీడీపీలోకి 50 కుటుంబాలు చేరినట్లు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీకి సమిష్టిగా కృషిచేసి వచ్చేఎన్నికల్లో టిడిపి-జనసేన పొత్తులో భాగంగా టీడీపీ అధికారంలోకి రావాలని కోరారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి మోహన్, మజ్జి మహేష్, మాజీ ఎంపీటీసీ కామిరెడ్డి సత్యనారాయణ, జగన్, గుషిడి జగన్నాథం, సత్యరావు, బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన శంకర్ ఫౌండేషన్ వైద్యశిబిరం

-65 మందికి వైద్య పరీక్షలు -25మందిని ఆపరేషన్లకు ఎంపిక

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ పాల కేంద్రం వద్ద సోమవారం నాడు విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరం విజయవంతమయింది. ఆప్టోమేట్రిస్ట్ రత్నం, క్యాంపు కో ఆర్డినేటర్ ఎస్ జోగారావుల సారథ్యంలోజరిగిన వైద్య శిభిరంలో 65మంది రోగులు హాజరు కాగా 25మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరందరికీ ఆపరేషన్ల నిమిత్తం బస్సులో శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి తరలించారు.

చెరువుల ఆక్రమిస్తే చర్యలు తప్పవు : తహశీల్దార్ ప్రసాద్

విశాలాంధ్ర-లక్కవరపుకోట: చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ ప్రసాదు అన్నారు. సోమవారం కొట్యాడ గ్రామానికి చెందిన కొంతమంది రైతులు స్పందన కార్యక్రమంలో సర్వే నెంబరు 258-2 లో చెరువు ఆక్రమణలకు గురై పంట పొలాలు జల ఆధారం చాలక పంటలు నష్టపోతున్నామని రైతులు తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారని తెలిపారు. తహసిల్దార్ స్పందించి మండలంలో అన్ని గ్రామాల్లో గల రెవెన్యూ పరిధిలో చెరువులు పరిశీలిస్తానని పరిశీలనకు వెళ్లే ముందు రైతులకు ముందస్తు సమాచారం తెలియజేస్తామని ఆయన తెలిపారు వచ్చిన స్పందన దరఖాస్తుపై విచారణ జరిపి చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల దినోత్సవం గోడపత్రిక విడుదల

విశాలాంధ్ర-పూసపాటిరేగ: మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమ వారం ఉదయం ఈ నెల 9న జరిగే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వివరాలు తెలిపే గొడపత్రికను మండల అభివృద్ధి అధికారిణి రాధిక విడుదలచేశారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, అందరూ పాల్గొవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మండల అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టెన్త్ పబ్లిక్ పరీక్షల సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: స్థానిక బాడంగి జడ్పీ పాఠశాలలో మార్చిలో జరగబోవు ఎస్.ఎస్.సి పబ్లిక్ పరీక్షల కోసం 400 మంది విద్యార్థులు రాయటానికి సరిపడా గదులు, బెంచీలు, ఫ్యాన్లు, మంచినీటి వసతి,టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయో లేవో అని పరిశీలన కోసం సోమవారం మండల టీం సభ్యులు ఎంఈఓ2 ఎం. రాజేశ్వరి,వాడాడ, రేజేరు,బాడంగి హెచ్ఎంలు జి.సుందరరావు, జివిఎస్ మూర్తి దత్తి సత్యన్నారాయణ ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో పంటలు ఆరోగ్యకరం

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ కూరగాయల స్టాల్ ఏర్పాటుచేశారు. ఈ సందర్భం గా ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ బాలి సత్యనారాయణ, కుప్ప నాగమణి కార్యాలయ సిబ్బందికి స్థానిక సిబ్బందికి వెలుగు ఏపీఎం,సీసీలకు ప్రకృతి వ్యవసాయం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటిపక్కన ఖాళీ స్థలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి పాటిస్తూ కూరగాయలు పండించుకునితినాలని దీనివల్ల ఆరోగ్యాలు బాగుంటా యని, మనమే స్వయంగా పండించుకుని తినడం వల్ల ఆరోగ్య మెరిగే కాకుండా ఖర్చు కూడా తగ్గుతుందని అధికారులకు వివరించారు. కుప్ప నాగమణి ఈరోజు ప్రకృతి వ్యవసాయ కూరగాయలు వంకాయలు, టమాటాలు, కొత్తిమీర చిక్కుడు తోటకూర పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ మీసాలు విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ లు మరియు ఏపీ సీఎస్ఎఫ్ సిబ్బంది ఎంటి బాలి సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ కుప్ప నాగమణి తుమ్మగంటి సుశీల, చీడి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎస్‌కోట కాంగ్రెస్ టిక్కెట్‌కు డా.తిరుపతి దరఖాస్తు

విశాలాంధ్ర-జామి: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలలో టిక్కెట్ల కోసం అనేకమంది ప్రయత్నాలు చేస్తుంటారు. ఈనేపథ్యంలో ఎస్‌కోటనియోజకవర్గంనుంచి కాగ్రెస్ తరుపన పోటీ చేసేందుకు ప్రముఖ వైద్యుడు డా. గేదెల తిరుపతి ఆసక్తి చూపిస్తున్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన ఇప్పటికే ఎస్‌కోట టిక్కెట్ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకు ధరఖాస్తు చేసుకున్నారు. నియోజక వర్గంలోని జామిమండలంలో ఉన్న అలమండ గ్రామానికి చెందిన డా. తిరుపతి ప్రస్తుతం వృత్తి సేవలో భాగంగా జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఉంటున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఉంటూ ఎస్‌కోట టిక్కెట్‌కు తీవ్రంగా ప్రయత్నించారు. చివరి నిమిషంలో ఈయనను కాదని, ఆనాడు కోళ్ళ లలితకుమారిని ఎంపిక చేసారు. అప్పటినుంచి ఆయన టీడీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. అయితే తన స్వగ్రామమైన అలమండలలో వివిదరూపాలలో ఆయన సేవాకార్యక్రమాలను నిర్వహిస్తునే ఉన్నారు. విద్యార్థులకు,ప్రతిభా అవార్డులతోపాటు నగదు పంపిణీ,వృద్దులకు ఉచితంగా మందులు, పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాలను చేపడుతున్నారు. డా.తిరుపతి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం ప్రస్తుతం మండలంలో చర్చానీయాంశంగా మారింది.

గ్రామాలను దట్టంగా కమ్మేసిన పొగమంచు..

మామిడిపూతకు పొగమంచు ముప్పంటున్న రైతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండల పరిధిలో ఎస్.కోట, కొత్తూరు, వెంకటరమణపేట, బొడ్డవర, పోతనాపల్లి తదితర గ్రామాలను సోమవారం ఉదయం 9 గంటల వరకు పొగమంచు దట్టంగా కమ్మేసింది. ఈ పొగమంచు కారణంగా ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారులు లైట్ల వెలుగులో రాకపోకలు సాగించడం కనిపించింది. ఇక గత రెండు రోజుల నుండి దట్టంగా కురుస్తున్న పొగమంచు వలన మామిడిపూతకు నష్టం జరుగుతుందని, చెట్లకు వచ్చిన కొద్దిపాటి పూత మాడిపోయే పరిస్థితి ఉందని రైతులు వ్యాఖ్యానించారు. కాగా చిన్నారులు మేడలపై నుండి దట్టంగా పర్చుకున్న మంచును చూస్తూ ఎంజాయ్ చేశారు.

రోగుల సేవలపై ఆరాతీసిన నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేష్

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త డా. తలే రాజేష్ సోమవారం రాజాంలో స్థానిక సామాజిక ఆసుపత్రికి వెళ్లి, వైద్యులు, సిబ్బందిని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవల గూర్చి సూపరింటెండెంట్ డా. కె.హరి ని అడుగు తెలుసుకున్నారు. ఓపీ, శస్త్రచికిత్సలు, ముఖ్యంగా గర్భిణీల వార్డు, పిల్లల వార్డు, ఆర్థో వార్డు పరిశీలించి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం, ఇతర సౌకర్యాల గూర్చి ఆరా తీసారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూ. 25 లక్షల వరకు సహాయం పెంచారని, ఇది పేదలకు వరం లాంటిదన్నారు. పేదలపై సిఎం కు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

28 మద్యం బాటిళ్లు పట్టివేత : ఎస్ఐ జ్ఞానప్రసాద్

విశాలాంధ్ర-రామభద్రపురం : అక్రమంగా మద్యం బాటిల్లు తరలిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశామని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ అన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఆరికి తోట జంక్షన్ వద్ద దత్తిరాజేరు మండలం కోరాపు కొత్తవలస గ్రామానికి చెందిన ఒక వ్యక్తి 28 మద్యం బాటిల్లను అక్రమంగా తరలిస్తున్నాడ.నీ సమాచారం మేరకు అతన్ని తనిఖీ చేయగా మద్యం బాటిల్లు పట్టుపడ్డాయిఅని అన్నారు. అతనిపై కేసు నమోదు చేసి మద్యం బాటిల్లను సీజ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగార్జున ఏఎస్ఐ అప్పారావు పాల్గొన్నారు.

పెద్దల భూఆక్రమణపై రెవెన్యూ స్పందన

లేఅవుట్ దారులకు 6ఎ నోటీసులు అందజేత

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ గ్రామ పరిదిలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా విశాలాంధ్రలో సోమవారం వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. కథనంపై ఆరా తీసిన తహశీల్దార్ జి.రాంబాయి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు లేఅవుట్‌దారులకు భూఆక్రమణకు సంభందించి 6ఎ నోటీసులను జారీ చేసామని డిప్యూటీ తహశీల్దార్ సునీత వెల్లడించారు. ఆక్రమణపై విచారణ చేస్తామని, ఆక్రమణ జరిగితే ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదన్నారు.

ఆటో వాహనాలపై అధిక ఫీజులకై జారీ చేసిన జీవోలను రద్దు చేయాలి

ఆటో కార్మికుల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా శాఖ ద్వారా వాహన దారులపై భారీగా భారాలు వేస్తూ ఆటో వాహన కార్మికులు పొట్టలు కొట్టొద్దని ఫిట్నెస్, బ్రేక్ సర్టిఫికెట్లు జారీ ప్రక్రియను జిల్లాల వారీగా బడా కంపెనీలకు కట్టబెట్టేందుకు టెండర్లు పిలవడం సిగ్గుచేటని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన జీవోలను వెనక్కి తీసుకోవాలని పట్టణం చర్చి జంక్షన్ వద్ద ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోవడం ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీచేయడానికి చెల్లించాల్సిన ఫీజులను భారీగా పెంచుతూ ఆదేశాలు ఇవ్వటం ఘర్షనీయం ఈ పెంపుదల వల్ల వాహనదారులపై ఒక వెయ్యి కోట్లు రూపాయలు అదనపు భారం పడుతుందని. ఇప్పటికే మోటారు వాహనాల పన్ను, గ్రీన్ టాక్స్ టోల్ టాక్స్ భారీ పెనాల్టీలతో రవాణా రంగాన్ని వాహనదారులను దెబ్బతీస్తున్నాయి. ఇప్పుడు ఫిట్నెస్ పేరుతో 700 నుండి రూ,15 వేల వరకు పెంచడం దుర్మార్గ చర్యలని అన్నారు. రాష్ట్రంలోని ఒక కోటి 46 లక్షల వాహనదారులందరిపై ప్రతి సంవత్సరం ఈ భారం పడుతుందని.ఇప్పటివరకు 2 చక్రల వాహనాలు, సొంత కార్లు ఇతర రవాణాయాతర వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు అవసరం లేదు. కానీ తాజాగా 2 చక్రాల వాహనాలతో సహా అన్ని వాహనాలను ఫిట్నెస్ సర్టిఫికెట్లు పరిధిలోకి తీసుకురావడం ద్విచక్ర వాహనాలు 800 నుండి 1900 వరకు ఆటో వాహనా లకు 700 నుంచి 5300 వరకు కార్లు ఇతర లైట్ వాహనాలపై 1800 నుంచి 9300 మధ్య స్థాయి వాహనాలపై 1800 నుండి 12,000 భారీ వాహనాలపై 1800 నుండి 15 వేల భారం వేయడానికి కుట్రలు చేస్తున్నారని అన్నారు .ప్రైవేట్ సంస్థలు కట్టబెట్టడం వలన ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులే కాకుండా మరిన్ని రెట్లు అధికంగా వసూలు చేసే ప్రమాదం ఉందని. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషను పేరుతో ప్రైవేట్ సంస్థలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు ప్రక్రియ మొత్తాన్ని కట్టబెడుతున్నారు.బినామీ పేర్లతో టెండర్లు దాఖలాలు చేశారని ప్రైవేటు వ్యక్తులకు టెండర్లు అప్పగించవద్దని ఆటో కార్మికులు కోరారు.

9న డీ వార్మింగ్ డే విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-బెలగాం: ఫిబ్రవరి 9వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు. విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అన్నారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టరు విడుదల చేసారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు మందుల పంపిణీ జరగాలని ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. రక్తహీనత నివారణకు నులి పురుగులు నివారణ ఆవశ్యకత ఉందని గుర్తించాలన్నారు. నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయన చెప్పారు. అల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అందజేయాలని, 9వ తేదీన మాత్రలు తీసుకొని పిల్లలకు 10, 11 తేదీలలో విధిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బగాది జగన్నాథరావు మాట్లాడుతూ జిల్లాలో 84,426 మంది బాలురు, 88,465 మంది బాలికలు వెరసి 1,75,891 మంది బాలబాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీలు మినహా 3,750 విద్యా సంస్థలు ఉన్నాయని ఆయన చెప్పారు. అల్ బెండజోల్ మాత్రలు ఇప్పటికే క్షేత్ర స్థాయికి పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 4 వందల మిల్లీ గ్రాముల మాత్రలను ఉచితం గా అందజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 1 నుండి 5 సంవత్స రాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలోను, 6 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మింగించాలని ఆయన చెప్పారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్యం లక్షణం కనిపించిన వైద్య అధికారులను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు. 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించాలి. 2 నుండి 19 సంవత్సరాల విద్యా ర్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగేటట్లు చేయాలి. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, కెఆర్ఆర్ సి ఎస్డిసి జి. కేశవనాయుడు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ అధికారి డా. కొయ్యాన అప్పారావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

8న విజయవాడ లో జరిగే ఆశావర్కర్ల ధర్నాను విజయవంతం చేయండి ...

విశాలాంధ్ర-బెలగాం : ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిఎం & హెచ్ఓ డా. బి.జగన్నాధరావుకు ఆశావర్కర్ల యూనియన్ (సిఐటియు) సోమవారం వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, ఆశావర్కర్ల యూనియన్ నాయకులు ఎం. శివాని ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరశన తెలిపి అనంతరం డిఎం & హెచ్ఓ జగన్నాధరావుకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భముగా గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ కనీసవేతనం రూ. 10 వేలు ఇవ్వాలని, ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేదింపులు ఆపాలని, పాదయాత్రలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు, ఆశావర్కర్లు టి. కృష్ణవేణి, కె. జ్యోతి, ఎం.గౌరి పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలసిన మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానికమున్సిపల్ కమిషనర్ పొందూరు సింహాచలం సోమవారం జిల్లా కలెక్టర్ నిశాంతకుమారును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీ పై ఇక్కడికి రావడం జరిగిందని, గతంలో ఈ మున్సిపాలిటీలో కమిషనర్ గా 2021 వ సంవత్సరం జులై 2022 జూలై వరకు విధులు నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా ఉన్నతాధికారులు, శాసనసభ్యులు, పాలకవర్గ సభ్యులు, పట్టణ ప్రజల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.

కురుపాం తహశిల్దార్‌గా వేణుగోపాల్ బాధ్యతలు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం తహసిల్దారుగా ఎ.వేణుగోపాల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కురుపాం తహ శిల్దార్ ఆర్ రమేష్‌కుమార్ ఎన్నికలు బదిలీలలో భాగంగా కొమరాడ మండలం బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థాన లో అరకు వ్యాలీ మండలంలో పనిచేస్తూ బదిలీపై కురుపాం వచ్చిన వేణుగోపాల్ అందరికీ అందుబాటులో ఉంటూనే సకాలంలో సేవలు అందించే ప్రయత్నం చేస్తామని ఆయన మీడియాకు తెలిపారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పందన కార్యక్రమంను నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్ర మంను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ(అడ్మిన్) డాక్టరు దిలీప్ కిరణ్ లు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వినతులు తీసుకున్నారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం,ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. స్పందనలో ఎస్పి సిఐ సిహెచ్. లక్ష్మణరావు, డి.సి.ఆర్.బి సిఐ సిహెచ్. వాసునాయుడు, డి.సి.ఆర్.బి. ఎస్ఐ ఎస్ఐ ప్రకృద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరాడ: డిఎంఓ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులు ఆరోగ్యంపట్ల ఎప్పటికప్పుడు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలం టూ సోమవారం మండలంలో పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు ఆకస్మికంగా సందర్శించారు. సోమవారం ఉలిపిరి, పెదఖేర్జిల గిరిజన సంక్షేమ హాస్టల్స్,కొమరాడ పిహెచ్సి వైద్యాధికారి సందర్శించి అక్కడ హాస్టల్ లో ఉన్న విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులపై వైద్యాధికారులు, వార్డెన్స్, సిబ్బందిని ఆరా తీశారు.హాస్టల్స్ లో సిక్ రూం లను పరిశీలించారు. అక్కడ దోమలు లోపలకు రాకుండా ఎటువంటి చర్యలు చేపట్టారో పరిశీలించారు.అక్కడ చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేశారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని హాస్టల్ సిబ్బందికి, వైద్య సిబ్బంది సూచించారు.జ్వరాలు గుర్తిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు జరిపి,చికిత్స అందజేయాలని ఆ వివరాలు డిఎంఓ కార్యాలయానికి తెలియజేయాలని ఆదేశించారు. అవసరమైన విద్యార్థులకు జ్వర నిర్ధారణ పరీక్షలు చేయించారు. హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి పలు ఆరోగ్య సూచనలు చేశారు.అనంతరం కొమరాడ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసి జ్వరాలు ఏ మేరకు నమోదు అవుతున్నాయో పరిశీలించారు. మలేరియా,డెంగ్యూ గుర్తిస్తే వెంటనే తెలియజేసి గ్రామస్థాయిలో వారి ఆరోగ్య పర్యవేక్షణ చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్సిలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహనరావు పాల్గొని పలు ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష చేశారు.డ్రైడే కార్యక్రమం పై గ్రామాల్లో ప్రజలకు అవగాన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారా యణ, వైద్యాధికారులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ శామ్యూల్,హెచ్ఎం లు వెంకటరమణ,ఆర్.లక్ష్మి,పిహెచ్ఎన్ విజయకుమారి,హాస్టల్ వార్డెన్స్ కృష్ణవేణి రాజారావు,,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మిపురం నూతన ఎంపీడీఓగా జగదీష్ కుమార్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం నూతన ఎంపీడీవోగా జి.జగదీష్ కుమార్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో గుమ్మలక్ష్మీపురం ఎంపీడీవో గా పనిచేస్తున్న సాల్మన్ రాజుని బదిలీచేశారు. ఆయన స్థానంలో జి జగదీష్ కుమార్ ను గుమ్మలక్ష్మీపురం మండల ఎంపీడీవోగా నియమించడం జరిగింది.

కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-మక్కువ: మండలంలో వైయస్సార్సీపి కార్యాలయం నందు రాష్ట్రంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద ప్రజలకు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర వైద్య ఖర్చులకు డబ్బులు లేక చాలామంది ప్రాణాలు కోల్పోయి పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్లు మంజూరు జరిగింది. ఈ భాగంలోనే కొయ్యన్నపేట పంచాయతీ కంచేదువలస గ్రామానికి చెందిన కిడ్నీ వ్యాధి బాధితులు మింది గౌరమ్మ, రౌతు సింహాచలంకిమక్కువ వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మావూడి రంగునాయుడు చేతులమీదుగా 10 వేలు నగదును ఇవ్వడం జరిగింది, వీటితోపాటు రెండు వికలాంగుల పెన్షన్లు కూడా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో కంచెదు వలస నాయకులు బురిడీ చిన్నారావు, వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి పెంట సంజీవ నాయుడు వెల్ఫేర్ అసిస్టెంట్ రౌతు సతీష్ పాల్గొన్నారు.

అక్రమ బిల్లుల చెల్లింపులపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి ఆధ్వర్యంలో చేపట్టిన గిరిజన స్పందన కార్యక్రమంలో, భామిని మండలం దోకులగూడ గ్రామానికి చెందిన కొండ గొర్రె సోమేశ్ తమ గ్రామంలో రూ 2 కోట్లు నిధులతో ఉపాధి హామీ నిధులతో చేపట్టినటువంటి రహదారి పనుల్లో అక్రమ బిల్లులు చెల్లించారంటూ ఈ పనులు పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని దోకుల గూడ గ్రామస్తులు ఐటిడీపీఓ కు వినతి పత్రం అందించారు. అదేవిధంగా గిరిజన గ్రామాల్లో త్రాగునీరు, విద్యా, వైద్యం, రహదారులు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ వినతిపత్రాలను సమస్యలపై గిరిజనలు అందించారు. ఈ సమస్యలన్నీ త్వరగా పరిష్కరించాలని అధికారులుకూ పిఓ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏపీవో రోషి రెడ్డి ఈఈ ఎస్ సింహాచలం, పీహెచ్ఓ గణేష్, జిసిసి డిఎం సంధ్యారాణి, ఐసిడిఎస్ పిఓ రంగలక్ష్మి పాల్గొన్నారు.

నిరుపేద గిరిజనులకు ఇళ్ల పట్టాలివ్వాలి

సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-కురుపాం: మండలంలోని నిరుపేద గిరిజనులకు ఇళ్ల పట్టాలు, సాగు భూమిలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు తోటి జీవన్, గరుగుబిల్లి సూరయ్య మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలుగా ఉన్న పట్టాలు మంజూరు చేయాలని నూతన తహశీల్దార్ వేణుగోపాల్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మొండి సింగన్న, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు

పాచిపెంట నూతన తహశీల్దార్‌గా పి.బాల

విశాలాంధ్ర-పాచిపెంట: పాచిపెంట తహసీల్దారుగా పి.బాల సోమవారం బాధ్యతలు బాధ్యతలు చేపట్టారు. ఈమె శ్రీకాకుళం జిల్లా పలాస ఆర్డిఓ కార్యాలయంలో ఏవోగా పనిచేసి ఎన్నికల నేపథ్యం లో తాసిల్దార్ లో బదిలీలో భాగంగా ఆమె పాచిపెంట మండల తాసిల్దార్ గా బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇన్చార్జి తాసిల్దార్ గా ఇంతవరకు విధులు నిర్వహించిన ఎం రాజశేఖర్ కార్యాలయంలో పనిచేసిన రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమణ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కు స్వాగతం పలికి పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై దృష్టి పెట్టి వెంట వెంటనే సత్వర చర్యలు చేపడతామని అన్నారు. రైతులుఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలిసిసంప్రదించవచ్చని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు నాయకులు ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆర్ కె బట్టివలస చెక్‌పోస్టును తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ, ఏఎస్పీలు

విశాలాంధ్ర-పార్వతీపురం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు దృష్ట్యా చెక్ పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం ఆయన పార్వతీపురం ఏ ఎస్పీ సునీల్ షరోన్ తో కలిసి ఆర్ కె బట్టివలస వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఆకస్మిక తనిఖీచేసి నాటుసారా మరియు గంజాయి రవాణా అరికట్టుటలో భాగంగా వాహనతనిఖీలపై చెక్ పోస్ట్ స్టాఫ్‌కు తగు సూచనలు చేసారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి గంజాయి,నాటుసారా రవాణాపై, వాహనాల తనిఖీలపై దృష్టి సారించాలని, కేసులు పెట్టాలని సూచించారు. నిరంతరం పనిచేయాలని సూచించారు.

టీడీపీతోనే బీసీలకు న్యాయం : గుమ్మడి సంధ్యారాణి

విశాలాంధ్ర-పాచిపెంట: తెలుగుదేశం ప్రభు త్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని మాజీ ఎమ్మెల్సీ పార్లమెంట్ పొలిట్ బ్యూరో సభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి సంధ్యా రాణీ అన్నారు మండలంలో గల మిర్తివలసలో సర్పంచ్ కొత్తల సత్యవతి ఆధ్వర్యంలో సోమవారం జయహెూ బీసీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు జగన్ ప్రభుత్వంలో బీసీలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొంజుదేవ్ మండల పార్టీ అధ్యక్షులు పి.ప్రసాద్ బాబు కొత్తల పోలి నాయుడు తదితరులు హాజరయ్యారు

శాసనమండలిలో ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ ను సత్కరించిన ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర శాసనమండలిలో ప్రభుత్వ విప్ గా ఇటీవల నియమితులైన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ను విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేశారు. సోమవారం ప్రారంభమైన రాష్ట్ర శాసనసభ, శాసనమండలి బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ ని కలిసినట్టు ఎమ్మెల్సీ రఘురాజు వెల్లడించారు. ఈ సందర్భంగా కాసేపు ముచ్చటించారు.

మన్యం క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర-సీతంపేట: ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా పార్వతీపురం లో నిర్వహించిన పోటీల్లో ఖోఖో క్రీడలో గొయ్యిది సచివాలయంకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 9వ తేది నుండి విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కల్పనకుమారి ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, సీతంపేట స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, గొయ్యిది సర్పంచ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు సమయపాలన పాటించాలి

ఉపాధి పనులను పరిశీలించిన పీడీ ఉమాపరమేశ్వరి

విశాలాంధ్ర-జామి: ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు సమయపాలన తప్పకుండా పాటించాలని డుమా పిడి జి. ఉమాపరమేశ్వరి సూచించారు. సోమవారం మండలంలోని గొడుకొమ్ము గ్రామపరిదిలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె అకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా క్షేత్ర స్థాయిలో రికార్డులను, మస్తర్లను పరిశీలించారు. అనంతరం ఉపాధి మేట్లతోనూ, కూలీలతోనూ ఆమె మాట్లాడి పలు విషయాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ సమయానికి పనులకు రావాలని, అలాగే రూ.272లు రోజువారీ కూలి వచ్చేలా పనిచేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో నీడ సదుపాయాన్ని, మెడికల్ కిట్, మంచినీటి సదుపాయం ఉండేలా చూడాలని క్షేత్ర సహాయకుడు జగదీష్‌కు సూచించారు. అంతేకాకుండా 100రోజులకు దగ్గరలో ఉన్న వారిని పనికి తీసుకురావాలని, వారనితో పనిచేయించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పిడితోపాటు టెక్నికల్ అసిస్టెంట్ కేధారేశ్వరరావు పాల్గొన్నారు.

పాడుగు జ్యోతి దంపతుల వితరణ

అంగన్వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ అందజేత -పలువురి హర్షం

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడ గ్రామానికి చెందిన పాడుగు మధు, జ్యోతి దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. వేపాడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం -3 లో ఫ్యాన్ సదుపాయం లేదని గుర్తించి తమ సొంత నిధులతో కొనుగోలు చేసిన సీలింగ్ ఫ్యాన్ ను అంగన్వాడీ కేంద్రానికి ఉదారంగా సోమవారం అందజేశారు. కాగా ఇదే అంగన్వాడీ కేంద్రంలో ఈ దంపతుల కుమారుడు పాడుగు పార్థు చదువుతుండడం గమనార్హం. అంగన్వాడీ కేంద్రానికీ సీలింగ్ ఫ్యాన్ అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి రాజేశ్వరి , పాడుగు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎం వెంకటాపురంలో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం పంచాయతీ ఎం వెంకటాపురం గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామని గ్రామ ఉపసర్పంచ్ కర్రీ రామునాయుడు సోమవారం విలేకరులకు తెలిపారు గ్రామంలోని బీసీ కాలనీలో కాలువల నిర్మాణంతో పాటు ఉపాధి హామీ పథకం నిధులతో స్మశాన వాటికను రహదారి నిర్మించామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు జి సత్యనారాయణ నానాజీ తదితరులు పాల్గొన్నారు.

175 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలో ఇటకర్ల పల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులు 175 మద్యం సీసాలతో పట్టుబడినట్లు యస్ఐ కెకెకె నాయుడు తెలిపారు. అక్రమ మద్యంతో పట్టుపడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు యస్ఐ తెలిపారు.

20 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలం శ్యాంపురం తేదేపా క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో వంగర మండలం నీలయ్య వలస గ్రామానికి చెందిన 20 వైసీపీ ఎస్సీ కుటుంబాలు తెదేపాలో చేరారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కోండ్రు పార్టీ కండువాలు వేశారు,అనంతరం కోండ్రు మాట్లాడుతూ 4 లక్షల మంది దళిత సోదరులకు టిడీపీ హయాంలో ఉపాధి కల్పించిన ఎస్సీ కార్పొరేషన్ ను నేడు వైసీపీ ప్రభుత్వం హయాంలో సీఎం జగన్ మోహన రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేసి దళితులకు అందాల్సిన సంక్షేమంను కాలరాసారన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దు చేశారని, అందులో 27 పథకాలు దళితులకు చెందినవేనన్నారు, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వంగర మండలం పార్టీ అధ్యక్షులు పిన్నింటి మోహన రావు, లచ్చుభుక్త కృష్ణ మూర్తి,బెజ్జిపురపు రవి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నా మొదటి ఓటు జనసేనకే కార్యక్రమం నిర్వహించిన ఎన్ని రాజు

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం సమన్వయకర్త ఎన్నిరాజు ఆధ్వర్యంలో రాజాం పట్టణములో ఉన్న కేర్ హాస్పిటల్ జంక్షన్ లో లినా మొదటి ఓటు జనసేన కెలి అనే కార్యక్రమం నిర్వహించారు, విద్యార్థిని ,విద్యార్థులతో మమేకమై రాబోయే రోజుల్లో జనసేన ప్రభుత్వంలో యువత యొక్క ఆవశ్యకతను, వారి భవిష్యత్తు కోసం జనసేన పార్టీ తీసుకున్న కార్యక్రమాలను, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ మొదటి ఓటును నీతిమంతుడు, నిజాయితీపరుడు అయ్యిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌కి వేసి గెలిపిస్తామని, తద్వారా గాంధీజీ కలలు కన్న స్వరాజ్యాన్ని నిర్మించడానికి తమ ఓటు దోహదపడుతుందని ఆనందం వ్యక్తం తెలియజేసారు.

జెకెసికి 185 వినతులు

విశాలాంధ్ర-పార్వతీపురం: జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 185 వినతులు అందాయి. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి. విష్ణుచరణ్, కెఆర్ సిసి డిప్యూటీ కలెక్టరు జి. కేశవనాయుడులతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చే వినతులను సత్వరమే, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అదికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రజల పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 185 అర్జీలు అందజేశారు. సీతంపేట మండలం కొండచోర్లంగి నుండి జోగివలస గ్రామం వరకు రోడ్డు లేకపోవడం వల్ల మేము పండించే పంటలు మార్కెట్ కు తరలించాలన్న, అత్యవసర సమయంలో వాహనాలు గ్రామం వరకు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, కొండచోర్లంగి నుండి జోగివలస గ్రామం వరకు సిసి రోడ్డు మంజూరు చేయాలని ఎన్. ప్రవీణ్ కుమార్ అర్జీ అందజేశారు. గరుగుబిల్లి మండలం శివ్వం గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 216 కొండ పోరంబోకు భూమిని 10 మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం జీవిస్తున్నామని, ఆ భూమికి డి పట్టా మంజూరు చేయాలని పి. శ్రీనివాసరావు, ఇతరులు వినతి పత్రం సమర్పించారు. మక్కువ మండలం బాలగుడబ గ్రామంలో సర్వేనెంబర్ 157 డోర్ నెంబర్ 2-31 వారసత్వంగా వచ్చిన స్థలాన్ని వేరేవారు ఆక్రమణ చేసి వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఆక్రమంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్ ని రద్దు చేయాలని ఎ. శంకరరావు దరఖాస్తు అందజేశారు. గరుగుబిల్లి మండలం దత్తివలస గ్రామానికి చెందిన టి. జనార్ధన రావు భూములు విభజనలో భాగంగా నా సోదరులకు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉన్నదని, ఆ భూములకు సర్వే నంబర్లు అవసరమైనందున మా భూమికి సర్వే నంబర్లు ఇప్పించి ఆన్లైన్లో మా భూములను నమోదు చేయవలసిందిగా కోరారు. పార్వతీపురం పట్టణానికి చెందిన టి. ప్రవీణ్ కుమార్ డోర్ నెంబర్ 19-158 రేకు ఇంటిని నిర్మించుకొని సుమారు 15 సంవత్సరాల నుండి నా కుటుంబంతో నివాసముంటున్నానని, నా ఇంటికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్ ను మంజూరు చేయవలసిందిగా కోరారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20/-లకు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఏపీ మధ్యా హ్న భోజన పథకం కార్మి కుల యూనియన్ సంఘం అధ్యక్షులు జి. వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దయా, రమాదేవి, ఇతరులు దరఖాస్తు అందజేశారు. సాలూరు మండలం బుట్టిగానివలస గ్రామానికి చెందిన ఎం. అప్పయ్య 35 కేజీల బియ్యం మరియు వృద్ధాప్యం పెన్షన్ ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బగాది జగన్నాథరావు, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ జిల్లా అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్. శివప్రసాద్, జిల్లా రవాణా అధికారి సి. మల్లిఖార్జునరావు, బిసి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. తిరుపతయ్య, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. రామచంద్రరావు, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి జెఎల్ఎన్ మూర్తి, జిల్లా విద్యా శాఖాధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి. వీర్రాజు, పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

సామాజిక వైద్య సహాయకుల సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర అధ్యక్షులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని సామాజిక వైద్య సహాయకుల సంఘాల సమాఖ్య(ఫెడరేషన్) వ్యవస్థాపక అధ్యక్ష,కార్యదర్శులు వీబీటీ రాజు, ఎంఎన్ రాజు పర్యవేక్షణ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం అన్నారు. ప్రపంచ క్యాన్సర్ రోజు ను పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న క్యాన్సర్ కు కారణాలు,తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కలిగించ వలసిన ఆవశ్యకత వివరించారు.వివిధ రకాల క్యాన్సర్ ల గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన కలిగించ వలసిన విషయాలు వివరించారు.ఎముకలకు సంబంధించిన క్యాన్సర్ ల లక్షణాలు ప్రాథమిక దశ లోనే గుర్తించ వలసిన ఆవశ్యకత గురించి తెలిపారు. కమ్యూనిటీ పారామెడిక్స్ యొక్క ఆవశ్యకత ఈ వ్యవస్థలో గ్రామీణ వైద్యుల వలన కలుగుతున్న ఉపయోగాలు,నష్టాలు వివరించి, ఇప్పటికయినా ప్రభుత్వం వీరి కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణపునః ప్రారంభించి గుర్తింపు నిచ్చి సమాజానికి మేలు జరిగేటట్లు గా ఉపయోగించు కోవాలన్నారు.డాక్టర్ కే జీ గోవిందరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణ ను ప్రారంభింపచేసేందుకు తమ పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.వ్యవస్థాపక అధ్యక్షులు వీబీటీ రాజు, ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు టి. రాధా కృష్ణయ్య లు మాట్లాడుతూ గత అరవై సంవత్సరాలుగా మా ఈ సంఘ సభ్యులు ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలాన్నింటిలోనూ భాగస్వాములమయ్యారని, దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సంపూర్ణ ఆలోచనతోనే కమ్యూనిటీ పారామెడిక్స్ శిక్షణకు రూపకల్పన చేసి జీఓ 429 విడుదల చేసారని, అయితే కొంతమందికి మాత్రమే జిల్లా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్స్ నందు శిక్షణ ఇచ్చి పూర్తిస్థాయిలో ఈశిక్షణ కొనసాగించలేకపోవుటం వల్ల ఒక మంచి కార్యక్రమం అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. తదుపరి ప్రభుత్వం కూడా జీఓ 465 చేసినప్పటికి కార్యక్రమం రూపుదాల్చుట జరగలేదని, ఈ గ్రామీణ వైద్యుల గుర్తింపు పరిపూర్ణమయితే ప్రజలకు మేలైన వైద్య సహకారం అందించగలరని,ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి వీలవుతుందన్నారు.

సిఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయమే శిరోధార్యం

డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు స్పష్టీకరణ

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ విషయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నిర్ణయమే శిరోధార్యం అని డీసీసీబీ చైర్మన్, వైసీపీ సీనియర్ నాయకులు వేచలపు వెంకట చినరామునాయుడు స్పష్టీకరించారు. మండల కేంద్రం వేపాడలో సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు.నియోజకవర్గంలో నాలాంటి చోటా మోటా నాయకులు టికెట్ స్థానికులకే ఇవ్వాలంటూ కొంతమంది, టికెట్ నాదంటే నాదని మరి కొందరు చెబుతున్న మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇక్కడ ఎమ్మెల్యే టికెట్ ఎవరికివ్వాలో ఆయనకు తెలుసని అనవసరమైన వివాదాలు సృష్టిస్తూ పార్టీని బలహీన పర్చడం ఎవరికీ తగదన్నారు. పార్టీ ద్వారా విలువైన పదవులు పొంది పార్టీకి వ్యతి రేకంగా కార్యకలాపాలు చేపట్టడం తల్లి పాలు తాగి తల్లి రొమ్ములను గుద్దడం క్షమార్హం కాదన్నారు. అవినీతి రహితుడిగా సౌమ్యుడుగా,ఉపకరారమే తప్ప అపకారం చేయని తత్వం గల ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అలుపెరుగని యోధుడిగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జనరంజకంగా నిర్వహించి ప్రజల మన్ననలు అందుకున్న ఎమ్మెల్యేకే మరోసారి టికెట్ ఇవ్వాలన్నారు. అలా జరగని పక్షంలో సీఎం జగన్మోహన్ రెడ్డి వేరేవారికి టికెట్ ఇచ్చినా పార్టీకి వెన్నుపోటు పొడవడం జరగదన్నారు. మాట తప్పని మడమ తిప్పని జగన్మోహన్ రెడ్డి సంగతి అందరికీ తెలిసిన విషయమేనన్నారు. కుటుంబాలు బాగుపడాలంటే మహిళలకే సంక్షేమ పథకాలు ఇవ్వాలన్న తలంపుతో మహిళా పక్షపాతిగా అన్ని సంక్షేమ పథకాలు పార్టీలు వర్గాలు, కుల మతాలు చూడకుండా సంక్షేమ ఫలాలు అందిస్తున్న జగన్ ను మరోసారి సీఎం చేసేందుకు ఇక్కడ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును మరోసారి గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీఎం జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించు కోవాల్సిన చారిత్రక అవసరం ఉందని ప్రజలంతా ఆయనకు అండగా నిలవాలని చినరామునాయుడు పిలుపునిచ్చారు.

పశు వైద్య కళాశాల వార్షికోత్సవ క్రీడా పోటీలు

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక పశు వైద్య కళాశాలలో వార్షికోత్సవ అంతర కళాశాల క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల స్థాపించి 7 సంవత్సరాల అయినా గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల యొక్క ప్రవేశాలు జరిగాయి. ప్రస్తుతం 4 సంవత్సరాల విద్యార్థులు తమ చదువులు కొనసాగిస్తున్నారు. వారి మధ్య క్రీడా స్ఫూర్తిని మరియు వారి ప్రతిభ తీయటానికి ఈ క్రీడల దొహధ పడతాయని పలువురు వక్తలు ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గోదావరి దేవి సరాఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బలిజేపల్లి రవి , గౌరవ అతిథులుగా రామారావు కోచ్ టెన్నికాయిట్ మరియు ప్రపంచ టెన్నికాయిట్ విజేత అయిన రెడ్డి మౌనిక పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ మక్కెన శ్రీను మాట్లాడుతూ వృత్తి విద్యా కళాశాలల్లో నిత్యం చదువులతో గడిపే విద్యార్థులకు ఈ క్రీడలు ఉపశమనాన్ని కల్పిస్తాయని, క్రీడల ఆరోగ్యానికి మరియు మానసిక ఉల్లాస ానికి తోడ్పడతాయని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. ఈ క్రీడోత్సవాలు భాగంగా సుమారు 210మంది విద్యార్థులు, విద్యార్థినిలు క్రీడా ప్రతిజ్ఞ కావించి సామూహిక మార్చ్ నిర్వహించడం పలువురిని ఆకర్షించింది. ముఖ్య అతిథి జాతీయ జెండాను, అసోసియేట్ డీన్ కళాశాల జెండాను ఎగురవేసి వందనం కావించారు. ఇతర అతిథులు క్రీడాజ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డా.వెంకట్రావు, విద్యార్థి సంబంధ వ్యవహారాల అధికారి, వ్యాయామ ఉపాధ్యాయు డు బి. త్రినాద్, పలువులు అధ్యాపకులు, విద్యార్థులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు.

పాడి పశువులకు గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర- లక్కవరపు కోట: మండలంలోని ఎల్ కోట సీతారాంపురం లో పాడిపశువుల గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించి వైద్యం అందించడం జరిగిందని పశువైద్యాధికారి కోరాడ గాయత్రి తెలిపారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆడి పశువులకు చూలు తనిఖీలు, కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్లు, ఎదకురాని పశువులను, తిరిగి పొర్లుతున్న పశువులకు, గర్భకోశ వ్యాధులకు వైద్యం అందించడం వైద్యం అందించడం అయిందని తెలిపారు. ఈ శిబిరంలో రైతులకు ఆడపిల్ల ఉత్పత్తి , పశుగ్రాస పెంపకం ప్రాముఖ్యత ఉపాధి హామీ పథకం ద్వారా శుక్రాస, చలికాలంలో పశుపోషణ, తీసుకోవలసిన జాగ్రత్తలకోసం తెలియజేయడమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి పశువుల రైతులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యసనాభివృద్ధి బోధనా కార్యక్రమాలు

పరిశీలించిన ఎంఈఓ సామల

విశాలాంధ్ర-బలిజిపేట: అభ్యస నాభివృద్ధి బోధనా కార్యక్రమా లను ఎంఈవో1 సామల సింహాచలం ఆధ్వర్యంలో లిప్ మండలబృందం సభ్యులు పరిశీలించారు. సోమవారం నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి ఆరు, ఏడు, ఎనిమిది తరగతులను పరిశీలించారు. తెలుగు, ఆంగ్లం,సైన్స్, సోషల్,గణితం సబ్జెక్టు ఉపాధ్యాయులు లిప్ విధానంలో బోధిస్తున్న తీరును లిప్ మోనట రింగ్ టీమ్ పరిశీలించి ఆన్లైన్లో విషయాలను నమోదు చేశారు. లిప్ రికార్డులను తనిఖీ చేశారు.అనంతరం జరిగిన రివ్యూలో ఎంఈవో ఉపాధ్యాయులకు పలుఅంశాలపై సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో చిలకలపల్లి స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ మజ్జి గౌరీ శంకరరావు, స్థానిక హెచ్ఎం ఎం రామారావు, రిసోర్స్ పర్సన్స్ బొత్స గణేష్, కె సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

విశాలాంధ్ర-గజపతినగరం: మండలం లోని దావాలా పేట గ్రామంలో సోమవారం జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఆ పథకం ఏపీవో సిహెచ్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మస్టర్లను పరిశీలించారు కొలతల ప్రకారం పనిచేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు.

దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి: దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్ ను పంపిణీ చేసిన విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ సోమవారం చీపురుపల్లిలో చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం ఏనుగువలస గ్రామ దివ్యంగులకు సి.యస్.ఆర్ మరియు ఎంపీ ల్యాండ్స్ ద్వారా మంజూరు అయిన బ్యాటరీ ట్రై సైకిల్ ను అందజేసిన విజయనగరం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ అయన వెంట ఎంపీటీసీలు కోసిరెడ్డి రమణ, ముల్లు పైడిరాజు, దబ్బాడ జగదీష్,తదితరులు పాల్గొన్నారు.

బొద్దాంలో అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు

పరిశీలించి నిలుపుదల చేస్తామన్న ఇంఛార్జి ఎంపిడిఓ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలోని అరిగివీధిలో సర్వే నెంబర్ 80లో గల ఉమ్మడి గ్రమకంటం స్థలాన్ని గ్రామానికీ చెందిన మండా వెంకటరమణ దౌర్జన్యంగా ఆక్రమించి అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు బాధిత కుటుంబం పల్లి చిన్నంనాయుడు ఇంఛార్జి ఎంపిడిఓ ఉమకు సోమవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాల్సిన గ్రామ పెద్దలు యర్రా సన్యాసిరావు తదితరులు మండా వెంకటరమణకు అండగా నిలిచి మాపై దౌర్జన్యం చేస్తున్నారని చిన్నం నాయుడు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఇంఛార్జి ఎంపిడిఓ ఉమా మాట్లడుతూ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపి అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేస్తామని వెల్లడించారు. అప్పటి వరకు నిర్మాణాన్ని నిలుపుదల చేయాల్సిందిగా పంచాయతి కార్యదర్శిని పంపించడం జరుగుతుందన్నారు.

తాగునీటి కొరత లేకుండా ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు

ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: తాగునీటి కొరత లేకుండా ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తున్నామని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం గంగుబూడి గ్రామంలో ఇంటింటికొలాయి శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజలు దాహం తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జలజీవన్ ద్వారా మంచినీటి కొరత లేకుండా ప్రభుత్వాన్ని చర్యలు చేపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొలగాని వరప్రసాద్, గ్రామ పెద్దలు కోసూరు రమణ, ఏర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ



విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్.కేశవరావు సోమవారం తెలియజేశారు. ఈ కోర్సుకి 18 నుంచి 28 సంవత్సరాల ఇంటర్మీడియట్ డిగ్రీ పాసైన యువతీ యువకులు అర్హులని కళాశాల స్కిల్ హబ్ కోర్డినేటర్ డాక్టర్ జి.ఈరన్న తెలిపారు. మరిన్ని వివరాలకు 7995691295, 9985703990 ఈ నెంబర్లను సంప్రదించాలని ఈరన్న కోరారు.

ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ శివారు సీతంపేట గ్రామంలో కీర్తి శేషులు, మాజీ ఎంపీటీసీ కొర్రాయి స్వామి నాయుడు జ్ఞాపకార్థం.. వారి సతీమణి పద్మావతి, వారి కుమారులు స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 90మంది విద్యార్థులకు రూ.10వేల విలువైన నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు వంటి విద్యాసామాగ్రిని సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎం.ఆర్.ఓ సన్యాసప్పుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని స్వర్గీయ స్వామినాయుడు పేరుతో పంపిణీ చేసిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్ద అప్పలసత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అండర్ బ్రిడ్జి లేదా పాస్ వే నిర్మాణం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మునిసిపల్ కొత్తవలసలో అండర్ బ్రిడ్జి లేదా పాస్ వే నిర్మాణం ఏర్పాటు చేయాలని ఎపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కోరారు. ఈ మేరకు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, డిఆర్ఎం సరబ్ ప్రసాద్, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ మీనాలను పార్వతీపురం కొత్తవలస ప్రతినిధులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మునిసిపల్ కొత్తవలస సమీపంలో ఉన్న రైల్వే లైన్ మీదుగా స్కూల్ పిల్లలు, పెద్దలు వెళ్ళుటకు ముఖ్యంగా ఆ ప్రాంతంలో అంతిమ సంస్కారాలు చేయుటకు శ్మశానవాటిక (బరియల్ గ్రౌండ్) కు వెళ్ళుటకు, సుమారుగా 9 గ్రామాల రాకపోకలకు కొత్తవలస ప్రాంతం ప్రజలకు మేలు జరిగేవిధంగా అండర్ పాస్‌వే నిర్మాణం జరిగే విధంగా పరిపాలన అనుమతులివ్వాలని కోరారు. కార్యక్రమంలో దేవకోటి శంకరరావు, భోఘవిల్లి శేఖర్, పాత్రుని దినేష్, దివిలి ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అట్టాడ పాఠశాలలో ఘనంగా సెల్ఫీ విత్ టాపర్స్

విశాలాంధ్ర-జామి:మండలంలోని అట్టాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సెల్ఫీవిత్ టాపర్స్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్నదొర, ఎంఇవో కె. గంగరాజులు హాజర య్యారు. పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులకు బహుమతులను అతిథిలు చేతుల మీదుగా అందజేసారు. అనంతరం సర్పంచ్ అమ్మన్నదొర మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో చదువుకున్న అనేకమంది ఉన్నత స్థానాల కు ఎదిగారని, వారిని ఆదర్శంగా తీసుకుని గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎంఇవో మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను బైటకు తెచ్చేందుకు ఉపాధ్యాయులు పలు పోటీలను, ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆట స్థలం ఇబ్బందిని గుర్తించి సర్పంచ్ అమ్మన్న దొర పాఠశాలకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలాన్ని పాఠశాలకు కేటాయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. సర్పంచ్ నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ, రమా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో బాబు భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

విశాలాంధ్ర -పార్వతీపురం/ సీతానగరం/ బలిజిపేట: నియోజక వర్గంలోని మూడు మండలాల పరిధిలోని సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్నందున టీడీపి అదినేత చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి లోకేష్, టీడీపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుల అదేశాలు సూచనలు మేరకు బాబు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ముమ్మరంగా జరిగేలా ఇంచార్జి విజయ్ చంద్ర ప్రత్యేక దృష్టి సారించారు.మూడు మండలాల్లో, పురపాలక సంఘంలో టీడీపి క్లస్టర్ ఇంచార్జిలు,పార్టీ బాధ్యులు లక్ష్యాలు పూర్తిచేయాలని కోరుతూ కార్యక్రమం నిర్వహించడంపై దృష్టి పెట్టారు.సోమవారంనాడు పార్వతీపురం మండలంలోని తాళ్ళబురిడి తదితర గ్రామాల్లో ఉదయం ఉపాధి హామీ పథకం పనుల వద్దకు,సాయంత్రం ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో కలసి కార్యక్రమంను నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని, అంతా చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసేందుకు సహకారాన్ని అందించాలని కోరారు. లక్ష్యాలు నెరవేర్చేందుకు టీడీపీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జిలు దృష్టి సారించాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో బోను దేవీచంద్రమౌళి,గొట్టాపు వెంకటనాయుడు, గొరజాన చంద్రమౌళి,బార్నాల సీతారాం, నారాయణరావు, బుడితిశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.